ప్రజాశక్తి

శుక్రవారం 3 మే 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఘంటసాలలో యూనియన్ బ్యాంకు వద్ద వేచి ఉన్న పింఛనుదారులు

విలపింఛెన్

- బ్యాంకుల వద్ద వృద్ధుల పడిగాపులు
- పింఛను కోసం అవస్థలు
- వేలాది మంది ఖాతాలు ఇనాక్టివ్
- ఆధార్ అనుసంధానం పూర్తయితేనే ఖాతాలో జమ
- కృష్ణాలో 2.43 లక్షల మంది పింఛనుదారులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

బ్యాంకు ఖాతాలో జమయిన పింఛను నగదు తీసుకోవడానికి సామాజిక పింఛనుదారులు తీవ్ర అవస్తలు పడుతున్నారు. కిలో మీటర్ల దూరంలోని బ్యాంకు బ్రాంచి కార్యాలయాల వద్దకు వెళ్లడానికి వాహనాలను సమకూర్చుకోవడం గగనంగా మారింది. బ్యాంకుల్లో గంటల కొద్దీ పడిగాపులు పడాల్సి వచ్చింది. ఇనాక్టివ్‌లో ఉన్న బ్యాంకు ఖాతాలను యాక్టివ్‌లోకి తీసుకు రావడానికి బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది.

పింఛనుదారులతో కిటకిటలాడుతున్న బందరులోని బ్యాంకు

ఈ నెలలో సామాజిక పింఛనుదారులకు బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశారు. కృష్ణా జిల్లాలో 2.43 లక్షల మంది 17 రకాల పింఛన్లను అందుకుంటున్నారు. వీరిలో 1.78 లక్షల మందికి బ్యాంకు ఖాతాల్లో నగదు జమయింది. 70 ఏళ్లు దాటిన (మిగతా 2లో)

హోం ఓటింగ్ ప్రారంభం

- వయోవృద్ధులు, వికలాంగులకు అవకాశం
- దరఖాస్తు చేసుకున్నవారు 1614 మంది
- తొలి రోజు ఓటు వేసిన వారు 399 మంది
- ఇళ్లకు వెళ్లి ఓటు వేయించిన బృందాలు
- ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి హోమ్ ఓటింగ్ ప్రక్రియ కష్ణాజిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైంది. 1614 మందికిగాను 399 మంది వయోవద్ధులు, వికలాంగులు హోం ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఓటు వేయలేని వయోవద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఈ విడత హోమ్ ఓటింగ్‌ను నూతనంగా ప్రవేశ పెట్టింది. కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం పార్లమెంట్ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోమ్ ఓటింగ్ బందాలు వద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి వారితో ఓటు వేయించాయి. పెడన, గుడివాడ, పెనమలూరు, గన్నవరం, అవనిగడ్డ నియోజక వర్గాల్లో జరుగుతున్న హోమ్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాలాజీ స్వయంగా పరిశీలించారు. జిల్లాలో (మిగతా 2లో)

మేనిఫెస్టో విడుదల చేస్తున్న బాబూరావు, కాశీనాథ్, శ్రీదేవి, రమణ

విజయవాడను మారుద్దాం రండి...

- ఇండియా వేదిక బలపరచిన సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావు
- 'సెంట్రల్' మేనిఫెస్టో విడుదల
- భారాలు వద్దు... అభివృద్ధి కావాలి
- విఎంసి ఆర్థిక వ్యవస్థ పరిపుష్టి కావాలి
- ఉపాధి, గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
- చెత్త పన్ను, నీటి మీటర్లకు వ్యతిరేకంగా చర్యలు
- ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్నుకు దూరం
- డిస్నీల్యాండ్, ఇతర ఖాళీ స్థలాలు ఇళ్ల స్థలాలుగా పంపిణీ
- ఇళ్ల పునర్మిణానికి రూ.5 లక్షల బ్యాంక్ రుణాలకు కృషి

ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు గురువారం 'విజయవాడను మారుద్దాం రండి' నినాదంతో మేనిఫెస్టోను విడుదల చేశారు. ప్రజలపై పన్నుల భారాలు వేయొద్దని పాలకులను డిమాండ్ చేశారు. నగరం వేగంగా అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. నగర పాలక సంస్థ ఆర్థికంగా పరిపుష్టి కావాల్సి ఉందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పేదలకు గృహ నిర్మాణ సౌకర్యం కల్పిస్తామని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చెత్త పన్నుకు, నీటి మీటర్లకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటామని, ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను రద్దుకు తన వంతు ప్రయత్నిస్తానని తెలిపారు. డిస్నీల్యాండ్, ఇతర ఖాళీ స్థలాలు పేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేస్తామన్నారు. ఇళ్ల పునర్నిర్మిణానికి రూ.5 లక్షల బ్యాంక్ రుణాలకు కృషి చేస్తానని బాబూరావు తెలిపారు.

(పూర్తి వివరాలు మధ్య పేజీలో)

పేదల కోసం భూ ఉద్యమాలు

ఎర్ర జెండా నేతలు జైళ్ల పాలు

గన్నవరం నియోజకవర్గంలో ఇనుమడించిన సిపిఎం ప్రతిష్ట

కథనం మధ్య పేజీలో

బందరులో ఉద్రిక్తత

- వైసిపి, టిడిపి కూటమి శ్రేణుల మధ్య ఘర్షణ
- స్టేషన్ వద్ద నేతల బైఠాయింపు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, కలెక్టరేట్ :

వైసిపి - టిడిపి, జనసేన, బిజెపి కూటమి కార్యకర్తల మధ్య గురువారం ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో మచిలీపట్నం (బందరు)లో ఉద్రిక్తత ఏర్పడింది. జనసేన నేతపై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆరోపిస్తూ టిడిపి, జనసేనకు చెందిన వందలాది మంది మచిలీపట్నం పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించారు. న్యాయం చేస్తామని జిల్లా ఎస్‌పి ఫోన్లో హామీ ఇవ్వడంతో వెనుదిరిగారు. దీనిపై ఆయా రాజకీయ పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలకు దిగారు. (మిగతా 2లో)

ఎస్‌పి కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న బాధితుడు, రవీంద్ర, బాలశౌరి

మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి మాణిక్‌ఠాకూర్

ఇండియా వేదికతోనే రాజ్యాంగ పరిరక్షణ

- బిబిఎలో కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి మాణిక్‌ఠాకూర్

ప్రజాశక్తి - విజయవాడ: కేంద్రంలోని బిజెపి-మోడీ పాలనలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జి మాణిక్ ఠాకూర్ ఆందోళన వ్యక్తం చేశారు. బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు భవన సముదాయంలోని న్యాయవాదుల సమావేశం హాలులో గురువారం ఆయన... ఇండియా వేదిక బలపరచిన విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లూరు భార్గవ్, (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

విలపింఛెన్

వృద్ధులు 75 శాతం మంది ఉన్నారు. బ్యాంకులు, బ్యాంకు కరెస్పాండెంట్లు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని పింఛనుదారులు నగదు తీసుకోవడానికి ఒకింత సౌలభ్యం లభించింది. ఈ రెండు అందుబాటులో లేని గ్రామీణ ప్రాంతాల్లోని వారు ఏడెనిమిది కిలోమీటర్లు ప్రయాణించి తమ ఖాతా ఉన్న బ్యాంకు కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చింది. కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, చల్లపల్లి, ఘంటసాల, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులు పది కిలోమీటర్లకుపైగా ప్రయాణించి బ్యాంకుల వద్దకు చేరుకున్నారు. వేసవి ఎండలకు భయపడి ముందుగా ఉదయం తొమ్మిది గంటలలోపే చాలా మంది బ్యాంకుల వద్దకు చేరుకున్నారు. బ్యాంకలు తెరిచే వరకు బ్యాంకు మెట్లమీద కూర్చున్నారు. బ్యాంకులు తెరిచిన తర్వాత అందరికీ ఒకేసారి పింఛన్లు పంపిణీ చేసే అవకాశం లేకపోవడంతో గంటల తరబడి బ్యాంకుల వద్ద పడిగాపులు పడాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే చాలాకాలంగా వినియోగంలో లేకపోవడంతో అనేక మంది పింఛనుదారుల బ్యాంకు ఖాతాలు యాక్టివ్‌లో లేవు. ఖాతాలు యాక్టివ్‌లోకి తీసుకు రావడానికి ఆధార్, ఫొటోలు ఇవ్వాలని బ్యాంకు అధికారులు పింఛనుదారులకు సూచించారు. ఇన్‌యాక్టివ్‌లో ఉన్న ఖాతాదారులు బ్యాంకుల చుట్టూ పలుమార్లు ప్రదక్షిణలు చేయాల్సి వచ్చింది. ఖాతా యాక్టివ్ అయిన తర్వాత మాత్రమే వీరికి నగదు తీసుకునే అవకాశం ఉంటుంది.

65 వేల మందికి ఇంటి వద్దే పింఛను

జిల్లాలోని వికలాంగులు 35 వేల మందితో పాటు అనారోగ్యం లేక బ్యాంకు ఖాతాలు లేని మరో 30 వేల మందికి పింఛను ఇంటి వద్దే పంపిణీ చేయాల్సి ఉంది. గురువారం 30 వేల మందికి పంపిణీ పూర్తి చేశారు. మరో 35 వేల మందికి పంపిణీ చేయాల్సి ఉంది.

హోం ఓటింగ్ ప్రారంభం

ఈ ప్రక్రియ ఈనెల 10వ తేదీ వరకు రెండు విడతలుగా నిర్వహించనున్నారు. ఈనెల 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి వారి ఓటును నమోదు చేయనున్నారు. 8వ తేదీలోపు హోమ్ ఓటింగ్ వినియోగించుకోలేని వారి ఇళ్లకు ఈనెల 9, 10 తేదీల్లో మరోసారి హోమ్ ఓటింగ్ బందాలు వెళ్లి వారి ఓటు నమోదు చేయనున్నారు. తొలి రోజు మచిలీపట్నంలో 14, గన్నవరంలో 98, గుడివాడలో 75, పెడనలో 57, అవనిగడ్డలో 56, పామర్రులో 23, పెనమలూరులో 76 మంది హోమ్ ఓటింగ్‌లో పాల్గొన్నారని అధికారులు తెలిపారు.

బందరులో ఉద్రిక్తత

వైసిపి మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) స్థానిక ఎనిమిదో డివిజన్లో గురువారం ప్రచారం నిర్వహించారు. జనసేనకు చెందిన అదే డివిజన్ ఇన్చార్జి కర్రి మహేష్ ఇంటివద్ద వైసిపి కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. కర్రి మహేష్‌తోపాటు జనసేన కార్యకర్తలు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరుపార్టీల కార్యకర్తలు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వైసిపి కార్యకర్తలు తమ ఇంట్లోకి ప్రవేశించి అందరిపై దాడి చేశారని, ఇంట్లోని వస్తువులను పగులగొట్టారని జనసేన నాయకులు మహేష్ ఆరోపిస్తూ మచిలీపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయలేదని తెలియడంతో మహేష్‌కు మద్దతుగా టిడిపి మచిలీపట్నం అభ్యర్థి కొల్లు రవీంద్ర, జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండ్రెడ్డి రామకృష్ణ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. వందలాది మంది పార్టీ కార్యకార్తలతో స్టేషన్ ఎదుట బైఠాయించారు. విషయం తెలిసిన జనసేన బందరు ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయడానికి ఎస్‌పి కార్యాలయానికి వెళ్లారు. కార్యాలయంలో ఎస్‌పి లేకపోవడంతో ఆయనకు ఫోన్లో జరిగిన ఘటన గురించి బాలశౌరి వివరించారు. తమ నాయకుడిపైనా, కార్యకర్తలపైనా దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయకపోతే వైసిపి అభ్యర్థి ఇంటి వద్ద బైఠాయిస్తామని హెచ్చరించారు. దీనిపై చర్యలు తీసుకుంటామని ఎస్‌పి ఫోన్లో హామీ ఇవ్వడంతో శాంతించారు. తర్వాత మహేష్ ఇంటి వద్దకు వెళ్లి దాడిలో గాయపడిన వారిని టిడిపి, జనసేన నేతలు పరామర్శించారు.

ఓర్వలేక వైసిపి కార్యకర్తలపై దాడి

మాజీ మంత్రి, బందరు ఎంఎల్ఏ పేర్ని నాని

తమ కుమారుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) చేస్తున్న ప్రచారాన్ని చూసి ఓర్వలేక జనసేన, టిడిపి కార్యకర్తలు తమ పార్టీ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని మాజీ మంత్రి, బందరు ఎంఎల్ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆరోపించారు. ఈ ఘటనపై ఆయన గురువారం బందరులోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కర్రి మహేష్ రౌడీ షీటరని ఆరోపించారు. వైసిపి ప్రచారంలో ఉన్న కార్యకర్తలు, మహిళలపై టిడిపి, జనసేనలోని రౌడీషీటర్లు ఉద్దేశ్యపూర్వకంగా వ్యూహం ప్రకారం దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఘటన జరిగిన ఐదు పది నిమిషాల్లోనే ప్రచారంలో ఉన్న కొల్లు రవీంద్ర, బాలశౌరి ఇద్దరూ అక్కడికి రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. బందరులో హంతకులను, గూండాలను, రౌడీలను వెంటేసుకుని తిరిగే చరిత్ర తమది కాదని, కొల్లు రవీంద్ర మంత్రిగా పనిచేసిన రోజుల్లోనూ ఆయన రైడీ షీటర్లను వెంటేసుకుని తిరిగారని విమర్శించారు. రాజకీయాల్లో ధైర్యంగా చేసిన పని చెప్పి ఓట్లడగాలని, ఆ ధైర్యం లేకే టిడిపి, జనసేన పార్టీల నేతలు కుయుక్తులకు దిగుతున్నారని విమర్శించారు.

ఇండియా వేదికతోనే రాజ్యాంగ పరిరక్షణ

విజయవాడ సెంట్రల్, పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థులు చిగురుపాటి బాబూరావు, జి.కోటేశ్వరరావు, పి.నాంచారయ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌ఠాకూర్ 400 లోక్‌సభ సీట్లతో తమను గెలిపిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని స్వయంగా బిజెపి ఎంపిలే చెబుతున్నారని అన్నారు. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు హరించి వేయబడుతున్నాయన్నారు. మళ్లీ మోడీ గెలిస్తే రాజ్యాంగం స్థానంలో మనుధర్మశాస్త్రం అమలు చేస్తామని బిజెపి నేతలు పదేపదే చెబుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మోడీ పాలనలో దేశం ప్రమాదకర మూలమలుపులో ఉందన్నారు. ఈ ప్రమాదం నుంచి దేశాన్ని కాపాడుకోవాలంటే మేధావులైన న్యాయవాదులు ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం నిర్మాణం, రాజధాని నిర్మాణం, పన్నుల మినహాయింపు తదితర న్యాయమైన వాటిని ఇండియా వేదిక అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ నీతికీ – అవినీతికీ, లొంగిపోయేవారికి–ఎదురొడ్డి పోరాడే వారికీ మధ్య ప్రస్తుతం ఎన్నికల సమరం జరుగుతోందన్నారు. ఎంతో చరిత్ర కలిగిన విజయవాడ బార్ అసోసియేషన్‌లోని న్యాయవాదులంతా ఎంతో విజ్ఞతగల వారని అన్నారు. ఒకే పార్టీలో 40 సంవత్సరాల నుంచి ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్నాని, ప్రజా ఉద్యమాలు చేసినందుకు పోలీసులు తనపై అక్రమంగా 73 కేసులు బనాయించారని, అవన్నీ తన వ్యక్తిగతమైనవి కావని అన్నారు. న్యాయవాదులకు ప్రజలను ఎంతో ప్రభావితం చేయగల శక్తి ఉందని, ఒకరు పది మందికి చెప్పి, ఇండియా వేదిక అభ్యర్థుల విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రోజుకో పార్టీ మారే వారిని, భూకబ్జాలు, భూదందాలు, రౌడీయిజం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వైసిపి, టిడిపి అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సిపిఐ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ...విజయవాడ నగరానికి రాజకీయ వలస పక్షులు డబ్బు సంచులతోదిగాయని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో బ్యాంక్‌లకు టోకరా పెట్టిన వారు, అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన వారు పోటీలో ఉన్నారని, వారందరికీ ఈ ఎన్నికల్లో న్యాయవాదులు ఎంతో విజ్ఞతతో ఆలోచించి ఓటు అనే ఆయుధం ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. పశ్చిమ నుంచి తనను గెలిపిస్తే న్యాయవాదుల సమస్యలపై పని చేయడంతో పాటు పశ్చిమ సిటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ విజయవాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి పి.నాంచారయ్య మాట్లాడుతూ ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపిస్తే నగరాన్ని అభివృద్ధి చేసుకోవడమే గాక, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి వీలవుతుందని అన్నారు. కాంగ్రెస్ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వల్లూరు భార్గవ్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే దేశ స్థాయిలో విజయవాడ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చంద్రమౌళి అధ్యక్షత వహించగా, కార్యదర్శి కె.రాజా వందన సమర్పణ గావించారు. బార్ అసోసియేషన్ సీనియర్ నాయకులు సుంకర రాజేంద్రప్రసాద్ (ఎస్ఆర్‌పి), సంపర శ్రీనివాసరావు, రాజారత్నం, ఎస్.రమేష్, చలసాని అజయ్, న్యాయవాది, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, నాయకులు గురునాధం పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మాణిక్ ఠాకూర్‌ను శాలువాతో న్యాయవాదులు సత్కరించారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate: **Vallabhaneni Vamsi Mohan, D.no.1-150/4B, Sri Nagar Colony, Gannavaram-521101. Gannavaram Mandal, Krishna District**

Name of political party: **Yuvajana Sramika Rythu Congress Party**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **General Election 2024 for Legislative Assembly Andhra Pradesh**

*Name of Constituency: **71-Gannavaram Assembly Constituency**

I **Vallabhaneni Vamsi Mohan** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	**Special Court for trial of criminal cases relating to elected M.Ps & M.L.As, Vijayawada**	**CC NO. 2481/2023**	**Charges have been framed on 15/02/2024**	**FIR No. 276/2019, Patamata P.S. Sections 188, 143, 149 of IPC & Section 32 of Police Act Unlawful assembly & disobedience to order duly promulgated by the public servant**
2	**Special Court for trial of criminal cases relating to elected M.Ps & M.L.As, Vijayawada**	**CC NO. 2475/2023**	**Charges have been framed on 15/02/2024**	**FIR No. 339/2019, Patamata P.S. Sections 143, 145, 188, 153-A, 149 of IPC & Section 32 of Police Act Unlawful assembly & causing inconvenience to the public and raising slogans**
3	**Special Court for trial of criminal cases relating to elected M.Ps & M.L.As, Vijayawada**	**CC NO. 2479/2023**	**Charges have been framed on 15/02/2024**	**FIR No. 342/2019, Patamata P.S. Sections 188 R/w. 149 of IPC & Section 131 of Representation of Peoples Act and Section 32 of Police Act Raising slogans and causing disturbance to the polling process**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum Punishment Imposed**
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

DR. VAMSI VALLABHANENI,
Yuvajana Sramika Rythu Congress Party

హోమ్ ఓటింగ్ పరిశీలన

● పెద ఆవుటపల్లి, ఉయ్యూరు, పెడనల్లో కలెక్టర్ పర్యటన

గన్నవరంలో ఓటింగ్ నిర్వహణను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో హెూమ్ ఓటింగ్ నిర్వహణ తీరును జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డికే బాలాజీ గురువారం పరిశీలించారు. తొలుత కలెక్టర్ పెద్ద ఆవుటపల్లిలో 85 ప్లస్ ఓటర్ ఎర్రం శెట్టి అన సూర్యావతి ఇంటి వద్ద హెూమ్ ఓటింగ్ బందం నిర్వహిస్తున్న హెూం ఓటింగ్ చూశారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓటరు డిక్లరేషన్ తీసుకోవాలని, బ్యాలెట్ నెంబర్, వోటర్ సీరియల్ కరెక్ట్ గా వేయాలని, సీక్రెసీ ఆఫ్ ఓటింగ్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం 85 ప్లస్ వయస్సు గలవారు వికలాంగులు, పోలింగ్ బూత్ కు వచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, ఈ సౌకర్యాన్ని వారు సక్రమంగా వినియోగించుకునేలా హెూం ఓటింగ్ బందాలు కషి చేయాలన్నారు. అనంతరం గన్నవరం జడ్పీ బాయ్స్ హై స్కూల్ ఆవరణలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ కలెక్టర్ పరిశీలించి ఈవీఎం కమిషనింగ్ అంటే బ్యాలెట్ యూనిట్ లో బందరు పార్లమెంట్ బ్యాలెట్ పేపర్ సెట్ చేయడం, కంట్రోల్ యూనిట్ లో అభ్యర్థులు వారి గుర్తులు లోడ్ చేయడం వాటికి సీల్ వేయడం వంటి కార్యక్రమాన్ని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ గన్నవరం నియోజకవర్గంలో ఈవీఎం కమిషనింగ్ వివరాలు కలెక్టర్ కు తెలియజేశారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలో హెూం ఓటింగ్కు అర్హత గల 273 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వారి ఇంటి వద్దనే హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గన్నవరం తాసిల్దారు పవన్ కుమార్, ఉంగుటూరు తాసిల్దార్ జేవీ సుబ్బారావు, హెూమ్ ఓటింగ్ బందంలో పివో లు పి. దాస్, కే మాధవరావు, మైక్రో అబ్జర్వర్ చైతన్య, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డికే బాలాజీ గురువారం పెనమలూరు నియోజకవర్గంలో హెూం ఓటింగ్ నిర్వహణ తీరు పరిశీలించారు. తొలుత గంగూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ కలెక్టర్ పరిశీలించి ఈవీఎం కమిషనింగ్ పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ డి రాజు పెనమలూరు నియోజకవర్గంలో ఈవీఎం కమిషనింగ్ వివరాలు కలెక్టర్ కు తెలియజేశారు. కలెక్టర్ ఉయ్యూరులో పిడబ్ల్యుడి ఓటర్ ఐలూరి నాగరాజు ఇంటి వద్ద హెూమ్ ఓటింగ్ బందం నిర్వహిస్తున్న హెూం ఓటింగ్ పరిశీలించారు. ఉయ్యూరు తాసిల్దారు ఎన్. గురుమూర్తి రెడ్డి, హెూమ్ ఓటింగ్ బందంలో పివో పి. వి. రమణ, మైక్రో అబ్జర్వర్ ఏ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి పెడన** : పెడన నియోజక వర్గంలో హెూం ఓటింగ్ నిర్వహణ తీరు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డికే బాలాజీ పరిశీలించారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు తోటమూల దళిత వాడలో పిడబ్ల్యుడి ఓటర్ ఆకుల వెంకటస్వామి ఇంటి వద్ద ఆ బందం నిర్వహిస్తున్న హెూం ఓటింగ్ ను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి, ముడా విసి పి. వెంకటరమణ పెడన నియోజకవర్గంలో ఈవీఎం కమిషనింగ్ వివరాలు కలెక్టర్కు నివేదించారు. పెడన తాసిల్దారు రావి రాంబాబు, హెూమ్ ఓటింగ్ బందంలో పివో ఈ. మధుమోహన్, మైక్రో అబ్జర్వర్ పి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 27వ వార్డు టిడిపికి చెందిన 100 మంది గౌడ యువత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని వైసిపి ఎన్నికల కార్యాలయంలో గౌడ యువతకు పార్టీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, కొడాలి చిన్ని వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శొంఠి బైరాగి, శొంఠి వెంకటేశ్వర్రావు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక :వైసిపికి చెందిన 35,36 వార్డులకు చెందిన నాయకులు టిడిపిలో చేరారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో వైసిపికి చెందిన 100 మందికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబుతో వెనిగండ్ల రాము ఆహ్వానించారు.

'చమక్కులు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : వర్ధమాన కవి, వసుధ బసవేశ్వర రావు రచించిన "చమక్కులు"మినీ కవితా సంపుటిని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సీపీ రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం రాత్రి ప్రపంచ కార్మిక దీక్షా దినం మేడే సందర్భంగా స్థానిక సిఐటీయూ కార్యాలయంలో సాహితీ ప్రవంతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి సాహితీ ప్రవంతి గుడివాడ అధ్యక్షులు లంకా సురేంద్ర అధ్యక్షత వహించారు. సందర్భంగా పలువురు కవులు తమ కవితలను వినిపించారు. కవులు జి. మరియ పీటర్, బసవేశ్వర రావు, చోడవరపు రూప, యలమర్తి కోటేశ్వరరావు, ఆవిర్నేని వెంకటేశ్వర రావు, సాహిత్యాభిమానులు టి. లక్ష్మణ రావు, సమీర్ పాల్గొన్నారు.

8న బహిరంగ సభను జయప్రదం చేయాలి : రఘు

నయవంచన పుస్తకం ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ గన్నవరంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ రఘు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో అవనిగడ్డ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపితో జతకట్టిన రాజకీయ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. దేశంలో బిజెపి పాలన దారుణంగా తయారయిందని విమర్శించారు. మతతత్వ బిజెపిని ఓడించేందుకు ప్రతి కార్యకర్త కషి చేయాలన్నారు. ఈనెల ఎనిమిదో తేదీన గన్నవరంలో జరిగే బహిరంగ సభకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం హాజరుకానున్నారన్నారు. కావున దివి ప్రాంతం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరి శివ నాగేంద్రం, సీనియర్ నాయకులు వాకారామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం ఆంధ్రప్రదేశ్ పౌర సంఘాలు ప్రచురించిన నయ వంచన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

మే డే వేడుకలు

మోపిదేవిలో...

మొవ్వలో...

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలంలో మేడే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.కార్మికులు ఆటో రిక్షా భవనిర్మాణ రంగాలకు సంబంధించి పెద్ద సంఖ్యలో మోపిదేవి సెంటర్ చేరుకుని కార్మికుల ఐక్యతను చాటుతూ మేడే వేడుకలు ఘనంగా జరిపారు. ఎర్ర జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జరిగిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. మోపిదేవి దేవస్థానం ముందు ప్రధాన సెంటర్లో ఎర్రటి అక్షరాలతో కార్మికుల వర్ధిల్లాలి అని తయారుచేసిన పెయింటింగ్ చూపర్లను ఆకట్టుకుంది. మండల సిపిఎం కార్యదర్శి బండి ఆదిశేషు, సిఐటియు నాయకులు రాజశేఖర్ ఆధ్వర్యంలో కార్మికులు పాల్గొన్నారు.

పనులు పూర్తి కాకుండానే

హడావుడిగా ఆర్యుబి ప్రారంభం

● మధురానగర్ ఆర్యుబిపై బాబూరావు విమర్శ
● విస్తృతంగా ఎన్నికల ప్రచారం

గొడుగులతో వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్న బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ : మధురానగర్ ఆర్యుబి పనులను సంవత్సరాల పాటు నిలిపివేసి ఎన్నికలకు ముందు హడావిడిగా రాకపోకలు ప్రారంభించి తమ గొప్పతనంగా వైసిపి, టిడిపిలు చెప్పుకోవడం సిగ్గుచేటని, సిపిఎం,ఇతర ప్రజాందోళన ఫలితంగా పాలకులు దిగివచ్చి ఇప్పటికైనా ఈ పనులు పూర్తి చేశారని సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి సిహెచ్ బాబూరావు సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నేతలతో కలిసి 29వ డివిజన్,మధురానగర్, సాయిబాబా కాలనీ, నేతాజీ కాలనీ, కాలవకట్ట, కొబ్బరి తోట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. రాకపోకలకు అవకాశం కల్పించినా, ఇంకా అసంపూర్తిగా మిగిలిపోయిన అండర్ బ్రిడ్జి పనులను బాబూరావు పరిశీలించారు. ఎన్నికల ప్రచార ప్రత్యేక వాహనం ద్వారా ప్రజలకు అభివాదం తెలుపుతూ ఆయన ఓట్లను అభ్యర్థించారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను స్థానిక ప్రజలు బాబూరావు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ...మధురానగర్ ఆర్యుబికి సంబంధించి ఇంకా అనేక పనులు నేటికీ సాగుతూనే ఉన్నాయన్నారు. రాకపోకలు ప్రారంభించిన తర్వాత కూడా పనులు జరగటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. మధురానగర్ అండర్ బ్రిడ్జి ఆరేళ్ల అనంతరం రాకపోకలకు అవకాశం కల్పించారని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం, గత తెలుగుదేశం ప్రభుత్వాలు ప్రజలకు నరకం చూపించిన ఫలితంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం సామాన్యుల భూములను రక్షించేదిగా కాకుండా భక్షించేదిగా ఉందని ధ్వజమెత్తారు. సిపిఎం, ఇండియా వేదిక నేతలు ఎన్ శ్రీనివాస్, పి కష్ణమూర్తి ,వై కష్ణ, చిన్నా , విజయ, శశి, రాము, మురళి, రామారావు, శివ, సుప్రజ, కళ్యాణ్, ఆశా, షకీలా పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ఐపి) లో శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రా లను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి అందచేశారు. యూనిసెఫ్ అనుబంధ సమగ్ర శిక్ష సంస్థ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి, బిసిడిఇ సంయుక్తంగా నిర్వహించిన ఎల్ఐపి కార్యక్రమంలో శిక్షణ పొందిన తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రశంసా పత్రాలను గురువారం ప్రిన్సిపాల్ కు అందించారు. డిగ్రీ విద్యార్థులు ఖాళీ సమయాలలో తమలో దాగి వున్న ప్రతిభకు మెరుగులు దిద్దుకోవడం కోసం లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ కు రూపకల్పన చేయడం మంచి పరిణామం అని ఉపకులపతి పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, విశ్వవిద్యాలయ బోర్డు ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బిసిడిఇ) సమన్వయకర్త డాక్టర్ ఎం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గరికపాటి మృతికి సంతాపం

నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మోపిదేవి : చల్లపల్లి జమిందారీ వ్యవస్థ వృతి రేకంగా పోరాడి రాజాగారి మిగులు భూములను పేదలకు దళితులకు పంచ డంలో విశేష కృషి జరిపిన సీనియర్ కమ్యూనిస్టు నాయ కులు గరికపాటి నాగేశ్వరరావు (68) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. మోపిదేవి మండలం నాగాయ తిప్ప గ్రామానికి చెందిన గరికపాటి నాగేశ్వరరావు తన కుటుంబంలో సోదరులను కాంగ్రెస్ కమ్యూనిస్టులపై సాగించిన ధమనకాండలో కోల్పోయారు. కాంగ్రెస్ తూటా లకు సోదరుల ప్రాణాలు కోల్పోయిన వెరవక కమ్యూనిస్టు యోధుడిగా ముందుకు సాగారు. ఆయన కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీకి ఎ నలెని సేవలందించారు. ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన నాగేశ్వరావు మరణం పార్టీకి తీరని లోటని మండల సిపిఎం కార్యదర్శి బండి ఆదిశేషు, మండల సిఐటియు నాయకులు రాజశేఖర్ చల్లపల్లి సిపిఎం నాయకులు మధు తదితరులు అన్నారు. ఈసందర్భంగా బుధవారం నాగేశ్వరావు భౌతిక కాయాన్ని సంద ర్శించి పార్టీ గౌరవ మర్యాదలతో ఎర్రజెండా కప్పి వీడ్కోలు పలి కారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ :అవనిగడ్డలో మొట్టమొదటిసారి జగన్మోహన్రెడ్డి అభిమాన సంఘాన్ని ఏర్పాటు చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మొదటి తరం నాయకుడిగా కొనసాగిన కటికల అప్పారావు ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. గురువారం అవనిగడ్డలోని ఎన్డీఏ కూటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా అప్పారావుకు జనసేన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, టిడిపి అవనిగడ్డ మండల అధ్యక్షులు యా సం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

4న అవనిగడ్డలో పవన్కళ్యాణ్ పర్యటన :జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈనెల 4వ తేదీన సాయంత్రం అవనిగడ్డలో పర్యటించనున్నట్లు జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని కోరారు.

బుద్ధప్రసాద్ గెలుపు కోరుతూ ప్రచారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో టిడిపి, బిజెపి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ గెలుపును కోరుతూ కూటమి నాయకులు తొమ్మిదవ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బేవర్స్ కాలనీ ఎస్టీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యసం చిట్టిబాబు జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు వచ్చు వెంకటనాథ్, మతి సుబ్రమణ్యం, గాజుల పోతరాజు, సింహాద్రి, పవన్, దుడ్డు మురళి, బండే రాఘవ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శుక్రవారం
3 మే 2024

కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడానికి ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు దోహదం చేస్తా యని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సోదరి అనిత అన్నారు. గురువారం పమిడిముక్కలు మండలం లోని పెనుముచ్చ గ్రామంలో ఆమె పర్యటించి కైలా అనిల్ కుమార్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఎలమంచిలి గణేష్, అక్కినేని సతీష్, కొడమంచిలి మహేష్, మారపాక మహేష్, గురువింద పల్లి వంశీ లక్ష్మి శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-కంకిపాడు : వైయస్సార్ తాడిగడప పట్టణ పరిధి తాడిగడప, పోరంకి కట్టల మీద ఇండియా వేదిక, పెనమలూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలిసిన సుబ్రహ్మణ్యం సిపిఎం సిపిఐ నాయకులతో కలిసి ఓట్లు అభ్యర్థించారు. తాడిగడపలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పక్షాలైన తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్సిపి పార్టీలలో ఓటు ఎవరికి వేసిన అది బిజెపికి చేరుతుందని, నానాటికి పెట్రేగిపోతున్న బిజెపి మతోన్మాదాన్ని అరికట్టాలంటే కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు, సిపిఐ నాయకులు నరసింహారావు, వీసం సోమశేఖర్, పాతాళ లక్ష్మిసింహాచలం, పి లక్ష్మీనారాయణ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఉప్పాల రాము

వైసిపితోనే అభివృద్ధి సాధ్యం : ఉప్పాల రాము

ప్రజాశక్తి-బంటుమిల్లి : ఎన్నికల ప్రచారంలో భాగంగా పెడన వైసిపి అభ్యర్థి ఉప్పాల రాము కతివెన్ను మండలం ఊర్లగొందితిప్ప గ్రామం వద్ద విజయీభవ యాత్ర గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెడన నియోజకవర్గంలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. తనను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు, సంక్షేమం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కానూరులో రామకృష్ణ ప్రచారం

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గం శాసనసభ కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలసౌరి తరపున నందమూరి తారకరామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి శంకర్ బాబు, బొర్రా గాంధీ, దోనేపూడి రవి కిరణ్, అంగిరేకుల మురళి, షేక్ బుజ్జి, కుర్రా నరేంద్ర, జనసేన నాయకులు తాతపూడి గణేష్, వల్లూరి కిరణ్, చలసాని రాము మరియు జనసేన టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వెనిగండ్ల రాము ప్రచారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు, మామిడికోళ్ల, కౌతవరం ఒకటో వార్డు, గుడ్లవల్లేరు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని గురువారం వెనిగండ్ల రాము నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను - గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిని గెలిపించాలని ఓటర్లను కోరారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, గుడ్లవల్లేరు మండలాల టిడిపి కమిటీ సభ్యులు,గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో స్థానికులతో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

విజయవాడను మారుద్దాం రండి...

- ఇండియా వేదిక బలపరచిన సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావు
- 'సెంట్రల్' మేనిఫెస్టో విడుదల
- భారాలు వద్దు...అభివృద్ధి కావాలి...
- విఎంసి ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం కావాలి

ప్రజాశక్తి - విజయవాడ : దశాబ్ద కాలం పాటు అత్యంత నిరాసరణకు, నిర్లక్ష్యానికి గురైన విజయవాడను ఓ నిశ్శబ్ద విప్లవం ద్వారా మారుద్దాం రండి.... కలిసి రండి...అని ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావుతో కలిసి గురువారం ఆయన... సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో అభ్యర్థి బాబూరావు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో బ్యాలెట్ నెంబర్ 2లో సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ప్రతి ఒక్కరూ ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తాము విడుదల చేసిన మేనిఫెస్టో నగర ప్రజల మేనిఫెస్టో అని పేర్కొన్నారు. దీనిపై నగర ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి, మరింత మెరుగుగా దీనిని రూపొందిస్తామని తెలిపారు. ప్రజలపై భారాలు వేయొద్దని, అభివృద్ధి జరగాలని, నగర ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం చెందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి, గృహ నిర్మాణం, పట్టాలు, మౌలిక సదుపాయాలు కల్పించడమే ఇండియా వేదిక తరుపున సిపిఎం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి-మోడీ, రాష్ట్రంలోని అధికార వైసిపి, అంతక ముందు టిడిపి ప్రభుత్వాల పాలనా కాలంలో రాష్ట్రంతోపాటు విజయవాడ నగరం తీవ్రమైన వివక్షకు గురైందన్నారు. ఈనేపథ్యంలో "విజయవాడను మారుద్దాం" అన్న నినాదంతో సిపిఎం ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించామని తెలిపారు. నగర ప్రజలు దీనిపై సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని బిజెపి-మోడీకి సలామ్‌లు కొడుతూ లొంగిపోయే నాయకులు, భూకబ్జాదారులు, భూ దందాలు చేసే వారు, అవినీతిపరులు కావాలా లేక దమ్ము, ధైర్యం కలిగి ప్రజాచైతన్యంతో అవిశ్రాం తంగా, నీతి వంతంగా అటు కేంద్రంపై, ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడే ప్రజాప్రతినిధి కావాలో తేల్చుకునే రోజు ఆసన్నమైం దన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. టిడిపి అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు గతసారి ఐదేళ్లు ఎంఎల్ఏగా పని చేశారని, అలాగే వైసిపి అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు రాష్ట్రమంత్రిగా, వైసిపి జిల్లా అధ్యక్షుడిగా పని చేసినా సెంట్రల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని వివరించారు. టిడిపి, వైసిపి అభ్యర్థులకు ప్రస్తుత ఎన్నికల్లో ఓట్లడిగే నైతిక హక్కు లేదన్నారు. నగరానికి, సెంట్రల్ నియోజకవర్గానికి వారు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తాము అధికా రంలో లేకపోయినా, గతంలో నగరపాలక సంస్థలో రెండుసార్లు కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న కాలంలో నగరంలో ఏమి అభివృద్ధి చేశామో బహిరంగ చర్చకు తాము సిద్ధమని, అందుకు వైసిపి, టిడిపి అభ్యర్థులు సిద్ధమేనా అని బాబూరావు సవాల్ విసిరారు. రాష్ట్ర విభజన అనంతరం క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ ఆధారిటీ (సిఆర్‌డిఎ) ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 56 మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన రాష్ట్ర రాజధానిని అభివృద్ధి చేసే విషయంలో విజయవాడ నగరాభివృద్ధి అంశం కూడా ఇమిడి ఉందన్నారు. కానీ గత టిడిపి ప్రభుత్వం కాలంలో ఆనాటి ముఖ్య మంత్రి చంద్రబాబు... అటు రాజధానిని, ఇటు విజయవాడ నగరాన్ని ఏవిధంగానూ అభివృద్ధి చేయలేదన్నారు. ప్రజలకు సినిమా గ్రాఫిక్స్ చూపిస్తూ ఊహాలోకంలో విహరింపజేశారని విమర్శించారు. నగరానికి ఏ ఒక్క ప్రాజెక్టునూ తీసుకు రాలేదన్నారు. యువతకు ఉపాధి చూపలేదన్నారు. అలాగే రాజ ధాని అమరావతి అని అసెంబ్లీ సాక్షిగా తొలుత అంగీకరించిన ప్రస్తుత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిత తర్వాత మాట మార్చి మూడు రాజధానులంటూ ఈ ప్రాంతాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే దేశ రాజధాని ఢిల్లీని తలదన్నే విధంగా రాష్ట్ర రాజధానిని నిర్మిస్తామని కేంద్రంలోని బిజెపి-మోడీ చెప్పి గుప్పెడు మట్టి, చెంబుడు నీళ్లు తెచ్చి చివరకు రాజధాని లేకుండా చేశారని దుయ్యబట్టారు. అటువంటి మోడీతో ప్రత్యక్షంగా టిడిపి అధినేత చంద్రబాబు, పరోక్షంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి జోడీకట్టి నగరాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. 15 ఏళ్లయినా (5,600 రోజులు) గుణదల ఫ్లైవోర్ నేటికీ మొండి గోడలతో దర్శ నమిస్తోందన్నారు. 2009 ఫిబ్రవరిలో ప్రారంభిం చిన గుణదల ఫ్లైఓవర్ నిర్మాణ పనులు మూడు ప్రభుత్వాలు, ఐదుగురు సిఎంలు మారినా నేటికీ అతీగతీ లేకుండా పోయిందన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి, గత సిఎం చంద్రబాబు వైఫల్యానికి ఇది అద్దంపడుతోందన్నారు. నిర్మాణాన్ని పూర్తి చేయ కుండా ఏళ్ల తరబడి అలాగే ఉంచి ప్రజల నుంచి తీవ్రమైన వ్యతి రేకత వస్తుం దన్న ఉద్దేశంతో తీరా ఎన్నికలు సమీపిస్తున్న తరు ణంలో హడా వుడిగా మధురానగర్ ఆర్‌యుబిని ప్రారంభించారని తెలిపారు. బెంజిసర్కిల్ ఫ్లైఓవర్‌ను నిడమా నూరు వరకు నిర్మిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. విజయవాడ అంటేనే.. వాణిజ్యం, వ్యాపారం, మోటార్-ఆటో, భవన నిర్మాణ రంగం, సర్వీసు రంగం ప్రధానమైనవని, కానీ ఈ నాలుగు రంగాలు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయాయని అన్నారు. కొత్తగా ఉపాధి అకాశాలు లేవని, ఉన్న ఉపాధి అవకాశాలు కూడా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో టిడిపి, వైసిపి ప్రజాప్రతినిధులు ఏ ఒక్క పరిశ్రమనైనా, సంస్థనైనా తెచ్చారా అని ప్రశ్నించారు. డిమార్ట్, రిలయన్స్, వాల్‌మార్ట్ లాంటి కార్పొరేట్ సంస్థలు నగరానికి రావడంతో 500 కిరాణా షాపులు మూతపడ్డాయని, వేలాది మందికి ఉపాధి పోయిందని పేర్కొన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 28 వేల గృహాలు నిర్మిస్తామని చెప్పి, కేవలం ఆరు వేలకు మాత్రమే పరిమితం చేశారని గుర్తుచేశారు. ఒక్కో లబ్ధిదారుడి నుండి రూ.50 వేల నుండి రూ.లక్ష వరకూ వసూలు చేశారని తెలిపారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం కింద సింగ్‌నగర్‌లో నిర్మించిన గృహా ల్లో 700 గృహాలు నేటికీ ఖాళీగానే ఉన్నాయన్నారు. అధికార వైసిపి, గత టిడిపి పాలనలో పేదలకు ఎన్ని గృహాలు కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉపాధి, ఇళ్ల స్థలాల పంపిణీ, గృహ నిర్మాణానికి కృషి

- చెత్త పన్ను, నీటి మీటర్లకు వ్యతిరేకంగా చర్యలు
- ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్నుకు దూరం
- డిస్నీల్యాండ్, ఇతర ఖాళీ స్థలాలు పేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ
- ఇళ్ల పునర్మిణానికి రూ.5 లక్షల బ్యాంక్ రుణాలకు కృషి

సిపిఎంను గెలిపిస్తే ఖాళీగా ఉన్న 57 ఎకరాల డిస్నీలాండ్ స్థలం, 20 ఎకరాల రైల్వే స్థలాలు, ఎక్సెల్ ప్లాంట్ స్థలాన్ని... మొత్తంగా 80 ఎకరాలను ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాల కింద పంపిణీ చేస్తామని సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావు తెలిపారు. గృహ నిర్మాణాలకు రూ.5 లక్షల చొప్పున బ్యాంక్ రుణాలను ఇప్పిస్తామని తెలిపారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం కింద నిర్మించి ఖాళీగా ఉన్న వెయ్యి ఇళ్లను రెండు నెలల్లో అర్హులైన పేదలకు పంపిణీ చేస్తామని బాబూరావు తెలిపారు. నగర పరిధిలోని కాల్వల కట్టలపై 50-60 సంవత్సరాల నుంచి ఇళ్లు వేసుకొని నివసిస్తున్న వారికి పట్టాలిస్తామని వివరించారు. గృహ నిర్మాణాలు చేపట్టడంతోపాటు పట్టాలిప్పిస్తామని తెలిపారు. సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్, గుణదల ఫ్లైఓవర్, రైల్వే ట్రాక్‌లపై రాకపోకలకు మధురానగర్, వాంబేకాలనీ తదితర ప్రాంతాల్లో ఆర్‌యుబిల నిర్మాణాలు, కాల్వలపై బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టి మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. విలువ ఆధారిత ఆస్తి పన్నును తగ్గించడంతో పాటు చెత్త పన్ను రద్దు చేసి, ప్రజలకు భారాలు లేకుండా చేస్తామన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన అమృత్ స్కీమ్‌లో భాగంగా కృష్ణానదీ తీర ప్రాంతంలోని విజయవాడలో నీటితో వ్యాపారం చేయడానికి పూనుకున్నారని విమర్శించారు. నగర వ్యాప్తంగా లక్ష వరకు నీటి మీటర్లు పెట్టాలని నగరపాలక సంస్థ లక్ష్యంగా నిర్దేశించుకొని ఆయా ప్రాంతాల్లో కొత్త లైన్లు కూడా వేస్తోందని తెలిపారు. అయితే స్థానిక ప్రజలను కలుపుకొని సిపిఎం చేసిన ఆందోళన ఫలితంగా మధురానగర్, పసుపుతోటల్లో బిగించిన 700 నీటి మీటర్లను తాత్కాలికంగా తొలగించారని తెలిపారు. కానీ వాటి ప్రమాదం ఇంకా పొంచి ఉందన్నారు. సిపిఎంను గెలిపిస్తే నీటి మీటర్లతోపాటు విద్యుత్ స్మార్ట్ మీటర్లను కూడా రద్దు చేస్తామన్నారు. గృహ యజమానులకే గాక అద్దెదారులకు సైతం భారంగా ఉన్న ఆస్తి విలువ ఆధారిత పన్నును రద్దు చేయాలని సిపిఎం ఇప్పటికే కోర్టులో న్యాయపోరాటం చేస్తోందన్నారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలతోపాటు స్మార్ట్ మీటర్లను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా విజయవాడ మెట్రోరైలు ఊసే లేకుండా పోయిందన్నారు. చివరకు నగరంలో దాని కార్యాలయాన్ని కూడా తీసేశారని తెలిపారు. మెట్రోరైలుకు నిధులు తీసుకురాకుండా అధికార వైసిపి, టిడిపి ప్రజాప్రతినిధులు ప్రధాని మోడీ వద్ద భజన చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రాజెక్టుపై వైసిపి, టిడిపి అభ్యర్థులు వెలంపల్లి, బొండా ఒక్కసారి కూడా మాట్లాడలేదన్నారు. ఇటువంటి ప్రజాప్రతినిధులతో అసెంబ్లీ కార్మికుల హక్కుల కోసం, ప్రజా సమస్యలపై మాట్లాడే వారే లేకుండా పోయారని అన్నారు. 30 యాక్ట్, 144 సెక్షన్లను ఏడాదంతా పోలీసులు అమలు చేస్తూ... పౌరహక్కులను, ప్రజాసామ్యాన్ని హరించి వేస్తున్నారని విమర్శించారు. తమను గెలిపిస్తే వీటిని కాపాడతామని అన్నారు. తనను ఎంఎల్ఏగా గెలిపిస్తే అసెంబ్లీలోనే కాకుండా ఎక్స్‌అఫిషియో సభ్యునిగా విజయవాడ నగరపాలక సంస్థలో కూడా అత్యంత కీలకంగా వ్యవహరిస్తూ నగరాభివృద్ధికి కృషి చేస్తానని బాబూరావు చెప్పారు. యువతను గంజాయి మత్తులో ముంచేసి దళారులతో పెద్దవ్యాపారం చేయిస్తున్నారని, అలాగే రౌడీయిజం, బ్లేడ్‌బ్యాచ్ పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తాను వీటిని పూర్తిగా అరికడతానని వివరించారు. నగరంలో సిఎం గులకరాయి చుట్టూతే అధికార వైసిపి, టిడిపి రాజకీయాలు నడుపుతూ బలహీన వర్గాలను, అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అసంఘటిత కార్మికులకు రూ.26 వేల వరు వేతనాలు ఇవ్వాలని కోరారు. ఆటో, ముఠా కార్మికుల వద్ద నుంచి పోలీసుల బలవంతపు ఇ-ఛలానాల వసూలు నిలుపుదల చేయిస్తామన్నారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపిస్తే సిపిఎస్ స్థానంలో ఒపిఎస్ అమలు చేసి, ఉద్యోగ కార్మికుల ప్రయోజనాలను కాపాడతామని తెలిపారు. శిలాఫలకానికే పరిమితమైన 200 పడకల ప్రసూతి వైద్యశాల నిర్మాణం, కాగితాలకే పరిమితమైన ఇఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి కృషి చేస్తానని సిహెచ్ బాబూరావు వివరించారు.

డెల్టా షుగర్ మూసివేతకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న నాయకులు (పాతచిత్రం)

పేదల కోసం భూ ఉద్యమాలు

- ఎర్ర జెండా నేతలు జైళ్ల పాలు
- గన్నవరం నియోజకవర్గంలో ఇనుమడించిన సిపిఎం ప్రతిష్ట

గన్నవరం ప్రాంతంలో బ్రహ్మాండమైన ప్రజా పోరాటాలు జరిగాయి. 1970 తరువాత అనేక భూ ఉద్యమాలు సాగాయి. పేదలకు కూడు, గూడు, గుడ్డ కోసం ఎన్నో చారిత్రక పోరాటాలు సాగాయి. సుందరయ్యగారు సాగించిన వర్గ పోరాట స్ఫూర్తితో కూలి పోరాటాలు, కిలో బియ్యం రూపాయికే అమ్మించడం, పేదలకు ఇళ్ల స్థలాల కోసం ఉద్యమాలు చేయడం వంటివి సాగాయి. గన్నవరం నియోజకవర్గానికి మూడుసార్లు నేతృత్వం వహించిన పుచ్చలపల్లి సుందరయ్య నేర్పిన వర్గపోరాట స్ఫూర్తే మరిన్ని ఉద్యమాలకు ప్రేరణగా నిలిచింది. పేదలకు భూమి దక్కడం కోసం 'ప్రభుత్వాన్ని ఎదిరిస్తాం.. అవసరమైతే జైళ్లకు వెళతాం' అంటూ పార్టీ నేతలు గ్రామగ్రామాన ఉద్యమించారు. ఈ పోరాటంలో పేదలు కూడా భాగస్వాము లయ్యారు. పోలీసు నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా పెత్తందారుల ఆక్రమణలో ఉన్న, ఖాళీగా ఉన్న భూముల్లో జెండాలను పాతారు. ఈ ఉద్యమాల్లో పాల్గొన్న సిపిఎం నేతలెందరూ జైళ్ల పాలయ్యారు.

ప్రజాశక్తి - గన్నవరం :

గన్నవరం మండలం దావాజీగూడెం గ్రామంలో 500 మంది పేదలు ఇళ్ల స్థలాలు లేకుండా ఉన్నారు. వారికి దేవాలయ భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేసినా అధికారులు స్పందించలేదు. ఈనేపథ్యంలో ఎన్‌టిడిఎఫ్‌లో ఖాళీగా ఉన్న 1.5 ఎకరాలను పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పోరాటం చేపట్టింది. 15 రోజులపాటు సాగిన ఈ ఉద్యమంలో రోజుకు 300 మంది వరకు పాల్గొన్నారు. పోలీసు నిర్బంధాలను అధిగమించి రోజూ సదరు భూమిలోకి వెళ్లి గుడిసెలు వేసుకున్నారు. ఎర్రజెండా నేతలు వారికి అండగా నిలబడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి సిపిఎం నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, వై.నరసింహారావు, మల్లంపల్లి జయమ్మ, మరో 10 మంది నాయకులను అరెస్టు చేశారు. అనంతరం జైలుకు పంపారు. అయినా ఉద్యమాన్ని ఆపలేదు. తమ స్వాధీనంలో ఉన్న భూమిని తమకు పంపిణీ చేయాలని రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. రాజీవ్ కాలనీ, దావాజీగూడెం గ్రామాల్లోని పేదలు సంఘటితమై ఎర్రజెండాలు చేతబూని "మాకు భూమి ఇస్తారా? ఆక్రమించుకోమంటారా' అని నినదిస్తూ ఉద్యమించారు. పోలీసులు రంగ ప్రవేశం చసినా "మమ్ములను అరెస్ట్ చేసుకోండి.. మేము అడిగేది న్యాయమైన కోరిక" అంటూ ఉద్యమాన్ని కొనసాగించారు. రాత్రి వేళల్లోనూ భయం లేకుండా కొవ్వొత్తుల సాయంతో ఆక్రమిత భూముల్లోనే ఉన్నారు. ఈ ఉద్యమంలో మహిళలు ధైర్యంగా నిలబడడం విశేషం.

అలాగే కేసరపల్లి పంచాయతీ పరిధిలోని దుర్గాపురం వద్ద రోడ్డుకు ఇరువైపులా ఖాళీగా ఉన్న భూమిని ఆక్రమించి పేదలు గుడిసెలు వేశారు. వంటా వార్పూ చేసుకుంటూ ఆ గుడిసెల్లోనే ఉండిపోయారు. రెండుసార్లు పోలీసులు.... రెవెన్యూ అధికారుల సహకారంతో ఆ గుడిసెలను తొలగించారు. అయినా పేదలు వెనక్కి తగ్గకుండా మళ్లీ మళ్లీ పలుసార్లు గుడిసెలు వేసుకున్నారు. సిపిఎం నాయకులు సుదాబత్తుల బుజ్జి, పిల్లి మహేష్, మరి కొంతమంది పేదలకు అండగా నిలబడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులు రాత్రి సమయంలో ఆ ప్రాంతానికి వచ్చి నేతలను అరెస్టు చేశారు. అనంతరం రాజమండ్రి జైలుకు తరలించారు.

అలాగే కొండపావులూరు గ్రామంలో కొండగట్టు కొమ్ములను పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ భూపోరాటం జరిగింది. కొండగట్టుపై ఖాళీగా ఉన్న 100 ఎకరాలను పేదలకు ఇవ్వాలని కోరుతూ ఆ భూమిలోకి ప్రవేశించి ఆక్రమించారు. పేదలు తలో 20 సెంట్ల చొప్పున మార్కింగ్ చేసుకుని వాటిలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుకున్నారు. 15 రోజులపాటు ఈ ఉద్యమం సాగింది. ఆ తర్వాత రెవెన్యూ అధికారులు... పోలీసులను రంగంలోకి దించారు. ఈ పోరాటంలో పాల్గొన్న వారంతా దళితులే. భూమి కోసం ఏ త్యాగానికైనా సిద్ధమని వారు ప్రకటించారు. ఎర్రజెండా తమకు అండగా ఉందన్న ధీమాతో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు 50 మంది వరకు కుటుంబ సభ్యులతో కలిసి పలుగు, పారా, తట్టా, బుట్ట చేత పట్టుకుని భూమిలోకి వెళ్లారు. భూమిలో ఉన్న పిచ్చి మొక్కలను ముళ్లపొదలను నరికి శుభ్రం చేశారు. "ఈ భూమి మాది, పట్టాలు ఇవ్వండి' అని రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు అందించారు. రెవెన్యూ అధికారులు పెట్టిన కేసుల మేరకు పోలీసులు కొంతమందిని అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈపోరాట ఫలితంగా పేదలకు భూమిని పంచి పట్టాలు అందజేశారు. ఈ భూపోరాటం విజయవంతమైంది. అలాగే ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లోనూ పెద్దఎత్తున భూ పోరాటాలు జరిగాయి. పేదలను సమీకరించి ప్రభుత్వ భూములను ఆక్రమించారు. ఫలితంగా కొన్ని గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయి.

పోలవరం కాల్వ బాధితులకు మెరుగైన నష్టపరిహారం

గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామం పోలవరం కాల్వ నిర్మాణంలో మామిడి తోటలు, పొలాలు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో నెల రోజులపాటు ఉద్యమం సాగింది. అప్పటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు వి.కష్ణయ్య, వి.శ్రీనివాసరావు పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు. వీరపనేనిగూడెం గ్రామంలో టెంట్ వేసి రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ప్రభుత్వం దిగిరాకపోతే ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తం చేస్తామని నేతలు హెచ్చరించారు. గన్నవరంలో పలుసార్లు నిరసన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. దీంతో ప్రభుత్వం దిగొచ్చి ఎకరానికి రూ.40 లక్షలపైబడి పరిహారం అందించింది. రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. సిపిఎం పోరాటం వల్లే తమకు న్యాయమైన పరిహారం అందిందని రైతులంతా ముక్తకంఠంతో చెప్పారు.

కాల్వలకు నీటి మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం

నీటి మీటర్ల పోరాటంలో అరెస్టయిన నేతలు (పాతచిత్రం)

కాల్వలకు నీటి మీటర్లు ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమం సాగింది. ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఏలూరు కాల్వకు నీటి మీటర్లు ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున ఆందోళన సాగింది. వీటి వల్ల రైతులపై భారం పడుతుందని, సాగుకు వినియోగించిన నీటికి డబ్బులు వసూలు చేయడం ఏంటని ప్రభుత్వాన్ని నిలదీశారు. నీటి మీటర్లను పగలగొట్టేందుకు ప్రయత్నించారు. ఈ ఉద్యమంలో రైతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫలితంగా రైతు సంఘం రాష్ట్ర నేతలు వై.కేశవరావు, వేమారెడ్డిలతో పాటు మరి కొంతమందిని అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఈఉద్యమ ఫలితంగా జిల్లాలో ఎక్కడా కాల్వలపై నీటి మీటర్లు పెట్టలేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఓ అడుగు వెనక్కి తగ్గింది.

డెల్టా షుగర్ మూసివేతకు వ్యతిరేకంగా ఉద్యమం

బాపులపాడు మండలంలో కోట్లాది రూపాయలతో నిర్మించిన డెల్టా షుగర్ ఫ్యాక్టరీ మూసివేతకు నిరసనగా పెద్దఎత్తున ఉద్యమాలు సాగాయి. ఆందోళనల్లో భాగంగా జాతీయ రహదారిని సైతం దిగ్బంధించారు. అందులో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈఉద్యమం రాష్ట్ర వ్యాప్త ప్రభావం చూపింది. పోరాడితే ఫలితాలు వస్తాయని ఈఉద్యమాలే నిరూపించాయి. ఎర్ర జెండా ప్రతిష్టను మరింత ఇనుమడింపజేశాయి.

సమస్యలపై ప్రశ్నించే కమ్యూనిస్టులను గెలిపించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.హరిబాబు
- ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని విస్తృత ప్రచారం

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజా సమస్యలపై ప్రశ్నించే కమ్యూనిస్టులను చట్టసభలకు పంపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. హరిబాబు పిలుపు నిచ్చారు. ఇండియా వేదిక, సిపిఐ కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి కళ్ళ వెంకటేశ్వరరావు గురువారం విజయవాడ రూరల్ మండలం గూడవల్లి, నిడమానూరు ప్రసాదంపాడు, ఎనికెపాడు, రామవరప్పాడు గ్రామాల్లో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లా డుతూ ఈనెల 8వ తేదీన గన్నవరంలో జరిగే సిపిఎం అగ్ర నేత సీతారాం ఏచూరి బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని చెప్పారు. భారత రాజ్యాంగానికి ముప్పుగా మారిన ఎన్డీఏ కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. దేశ సంపదను అదానీ, అంబానీకి దోచిపెడుతూ కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తున్న ప్రధాని మోదీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ముస్లిం మైనార్టీలు, క్రైస్తవులపై దౌర్జన్యాలు, దాడులు చేస్తూ హిందువుల ఓట్లతో గద్దెనెక్కుదామని చేస్తున్న కుయుక్తులను అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా సిపిఎం నాయకులు ముజఫర్ అహ్మద్, పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావుని గెలిపించాలని కోరుతూ గురువారం గన్నవరం పట్టణంలో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మదర్ తెరిసా కాలనీ, జగదీశ్వరరావు క్వార్టర్స్, బుద్ధవరం రోడ్డు లలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్టీ నాయకులు మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, విజయరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు కొత్తపేటలో పాటలు సాంస్కతిక నత్యాలతో ప్రజలను చైతన్యపరిచారు.

అభ్యర్థుల హోరాహోరీ ప్రచారం

ఆకుల శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న దృశ్యం

'ఆకుల'కు సత్కారం

ప్రజాశక్తి - భవానీపురం : తాను నిర్వహించే ఏ పదవికైనా వన్నె తెచ్చే సమర్ధవంతమైన నాయకుడు ఆకుల శ్రీనివాస్‌కుమార్ అని పలువురు ఎస్‌సి నాయకులు కొనియాడారు. వైసిపి ఎస్‌సి సెల్ స్టేట్ నాయకుడు జోసెఫ్ శివమణి ఆధ్వర్యంలో వైసిపి స్టేట్ సెక్రటరీగా నియమితులైన ఆకుల శ్రీనివాస్‌ను ఎస్సీ విభాగం నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పోలిమెట్ల శరత్, ఎస్సీ సెల్ సిటీ ప్రెసిడెంట్ బుదాల శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తాండ్ర ఇంద్ర కుమార్ పాల్గొన్నారు.

దేవాలయ భూమి వేలం వాయిదా

ప్రజాశక్తి - వత్సవాయి : జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు చెందిన గట్టుభీమవరం గ్రామములోని సర్వే నెం.60 లో య.19.60 సెంట్లు భూమికి గురువారం ఎన్.టి.ఆర్ జిల్లా, వత్సవాయి మండలం, గట్టుభీమవరం గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ఉ. గం.11.00 లకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త వి.ఎల్.ఇందిరాదత్తు ఆధ్వర్యములో, శేర్మోహమ్మద్ గ్రూప్ దేవస్థానముల, కార్యనిర్వాహణాధికారి, కుమారి వైష్ణవిపర్యవేక్షణలో బహిరంగ కౌలు వేలం పాటలు నిర్వహించగా సదరు బహిరంగ వేలములో పాల్గొనుటకు ఎవరు ముందుకు రాని కారణంగా వాయిదా వేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శిరపరపు హేమలత దేవి తెలిపారు.

నకిలీ పోలీసులు అరెస్టు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామ శివారు జీవాల సంత సమీపంలో విజయవాడ వైపు నుండి సిమెంట్ కంపెనీకి క్రేన్‌తో వస్తున్న లారీని లారీ పేపర్‌లు చూపించాలని డ్రైవర్, క్లీనర్లపై కార్‌లో వచ్చి పోలీసులమని జులుం ప్రదర్శిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. విషయాన్ని గ్రహించిన లారీ డ్రైవర్ లారీలో నుండి కిందికి దిగి చిల్లకల్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు విచారణ జరిపి జయంతిపురం, బూదవాడ గ్రామాలకు చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చిల్లకల్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

మసీదు నిర్మాణానికి సాయం అందజేస్తున్న దృశ్యం

మసీదు నిర్మాణానికి ఎన్ఆర్ఐ సాయం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామంలో మసీదు నిర్మాణానికి కావలసిన స్థలం కొనుగోలుకు మూడు లక్షల రూపాయలు అందిస్తానని ఎన్నారై వల్లభనేని గిరి గతంలో ప్రకటించారు. ఆ నగదును గురువారం మసీదు కమిటీ వారికి అందజేశారు. ముస్లిం సమాజానికి టిడిపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. వారి అభివృద్ధికి సంక్షేమానికి చంద్రబాబు వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దొడ్డ కృష్ణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు కోటగిరి వాసు బాబు సుభాన్ భాష షేక్ అలీషా పుట్రేల మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్‌ను గెలిపించాలని ఆసిఫ్ కుమారుడు షేక్ జావిద్ గడపగడపకూ వెళ్లి గురువారం ప్రచారం నిర్వహించారు. 50 డివిజన్‌లో జోడుబొమ్మల సెంటర్ నుంచి సాయిబాబా గుడి దాకా కొండ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. జావిద్ మాట్లాడుతూ ఏ గడపకెళ్ళినా జగన్ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని చెబుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. జగన్‌దే రానున్న కాలంలో హవా అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షురాలు చాముండేశ్వరి, వైసిపి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి షేక్ హసన్ భాషి, వైసిపి నాయకులు షేక్ మున్నూర్ భాష, షేక్ పాపా సోహెబ్, ఆర్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు. 40వ డివిజన్ కరకట్ట ప్రాంతంలో షారోన్ చర్చి క్రిస్టియన్ సమాజం దైవ సేవకులు ఫాదర్ కృప కిరణ్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ పాస్టర్లందరూ సుమారు 100 మంది ఆసిఫ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ గురువారం సమావేశాన్ని నిర్వహించారు.

వైఎస్ఆర్ కాలనీలో తిరుపతిరావు ప్రచారం

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ రూరల్ వైఎస్ఆర్ కాలని ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు గురువారం ప్రచారం నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ కాలనీ విచ్చేసిన సర్నాల తిరుపతిరావుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేశినేని నానిని, మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అనే నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల పార్టీ కన్వీనర్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల జెసిఎస్ ఇంఛార్జి, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రావు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి కంచికచర్ల : పదవులు రాజకీయం కోసం కాకుండా, ప్రజలకు మంచి చేసే వారిని ఎన్నుకోవాలని నందిగామ వైసిపి అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన మండలంలోని ఎస్ అమరవరం, వేములపల్లి, మోగులూరు, చెవిటికల్లు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఎస్.అమరవరం గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎడ్లబండిపై ఎక్కి వీధులవెంట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్ సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు.

జోరుగా ప్రచారం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం జోరుగా హుషారుగా సాగుతుంది. టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారంలో ముందడుగులోనే ఉన్నట్లు చెప్పవచ్చు. టిడిపి - జనసేన - బిజెపి కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేస్తున్నారు. ఇక అధికార వైసిపి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని నాని, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులు ఆలస్యంగానే ప్రచారాన్ని ప్రారంభించారని చెప్పవచ్చు. ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బొర్రా కిరణ్ కమ్యూనిస్టులతో కలిసి తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పాత నాగులూరు నుంచి మద్దుల పర్వ వరకు తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి రెండో విడత కొనసాగించేందుకు సిద్ధమవుతున్నారు.

ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి అభ్యర్థులు

ప్రజాశక్తి - విస్సన్నపేట : పుట్రేల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా విచ్చేసిన టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావులకు గ్రామ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు.

జగన్‌తోనే పేదలకు మేలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్రంలో పేద మధ్యతరగతి వర్గాల సంక్షేమంతో పాటు విద్యా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాటలు వేశారని విమలభాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమలభాను అన్నారు. పట్టణంలోని చింతలతోపులో సామినేని విమలభాను ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని తెలియపరుస్తూ, ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. పట్టణంలోని అమ్మినీ కాలేజ్ రోడ్డు, కాగితాల బజార్, ముత్యాలమ్మ తల్లి గుడి సమీపంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ వారి సతీమణి సామినేని విమలభాను, సోదరీమణులు జయశ్రీ, బెబి, కుమార్తె పద్మ ప్రియాంక, కోడలు కావ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని గౌరవరం, బండిపాలెం, గుండబోయినపాలెం గ్రామాల్లో ఎంపి కేశినేని నాని, ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారికి ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ టాటా ట్రస్ట్ ద్వారా గౌరవరం, బండిపాలెం గ్రామాలకు ఎన్నో సేవలు అందించామన్నారు. ఉదయభాను మాట్లాడుతూ జిల్లాలో మేటి పట్టణంగా జగ్గయ్యపేటను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నానని అన్నారు.

9వ డివిజన్ ప్రచారంలో గద్దె అనురాధ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకులు కలిసి విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రతి కుటుంబానికి ఎంతో మేలు చేసేవిగా ఉన్నాయని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. మహిళలను మరింత శక్తి వంతులను చేసేలా సంక్షేమ పథకాలు ఉన్నాయని ఆమె చెప్పారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ పరిధిలోని వట్టూరి భవానీ శంకర్ రోడ్, వెంకట రత్నం మాస్టార్ వీధి, ఎయిర్టెల్ ఆఫీసు రోడ్, రాఘవనగర్లో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, గద్దె హేమాన్స్ ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

కొండపల్లిలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ వారి సతీమణి సర్నాల నాగలక్ష్మి కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి, ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయి. మహిళలకు అండగా నిలిచిన ఈ దేశంలో ఏకైక నాయకుడు జగన్ మాత్రమే అంటూ జగన్ అందించిన కార్యక్రమాల గురించి, జగనన్న నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోను వివరించి, ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావును, విజయవాడ ఎంపి అభ్యర్థిగా కేశినేని నానికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. దుర్గాకాలనీలోని ప్రచార కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి కుమారుడు సర్నాల మణికంఠ, ఇబ్రహీంపట్నం వైసిపి నాయకులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

50వ డివిజన్‌లో ఆసిఫ్ తనయుడు జావెద్ ప్రచారం

వత్సవాయిలో ఇండియా వేదిక అభ్యర్థి కిరణ్ ప్రచారం

విజయవాడ 9వ డివిజన్‌లో గద్దె అనురాధ ప్రచారం

కంచికచర్లలో వైసిపి ప్రచారం

రెడ్డిగూడెంలో ఇండియా వేదిక అభ్యర్థుల ప్రచారం

బొర్రా కిరణ్ ప్రచారం

ప్రజాశక్తి - వత్సవాయి : బిజెపి బలపరిచిన టిడిపి అభ్యర్థిని, వైసిపి అభ్యర్థిని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇండియా వేదిక ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు అన్నారు. బుధవారం మండలంలోని గంగవల్లి పోచవరం లింగాల, డబ్బాకపల్లి, పెంట్యాలవారి గూడెం, పోలంపల్లి, తదితర గ్రామాల్లో ప్రచార యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షలు రూపాయలు రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కోసం పది సంవత్సరాలు జరుగుతుందని తెలిపారు. ప్రతి పేద విద్యార్థి చదువుకోటానికి ఒకటవ తరగతి పోస్ట్ గ్రాడ్యుటీ వరకు ఉచిత విద్య అందించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరలా దేశ ఆర్థిక అభివద్ధి చెందుతుందని ప్రాజెక్టులు పూర్తవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సిపిఎం నాయకులు తమ్మినేని రాంబాబు, పెంటి కోటేశ్వరరావు, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు ఎర్ర కుమారస్వామి, బ్లాక్ వన్ అధ్యక్షులు సనే రామారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అన్ని పాక వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

పింఛన్ కోసం పాట్లు - బ్యాంకుల వద్ద క్యూలు

గుడివాడ బ్యాంకులో

చాలా ఇబ్బందులు పడ్డాం - ఎన్ సీతా మహాలక్ష్మి, మరియమ్మ, ఎస్ వెంకమ్మ

ప్రతి నెలా బాగానే ఇచ్చారు. ఈ ఎలక్షన్ పుణ్యమా అని మమ్మల్ని రోడ్డుపాలు చేశారు. తప్పని పరిస్థితి అయ్యి బ్యాంకుకు రావాల్సి వచ్చింది. బ్యాంకులో అందరూ ఒకేసారి రావడంతో చాలా ఇబ్బందులు పడ్డాం. **(గుడివాడ)**

బంటుమిల్లి

ప్రజాశక్తి - గుడివాడ : ఎలక్షన్ కోడ్ అమలులో ఉండటం వల్ల పింఛన్‌లను నేరుగా లబ్దిదారుల ఖాతాలో వేయడంతో పింఛన్ లబ్దిదారులు బ్యాంకుల వద్దకు పరుగులు తీశారు. బుధవారం పింఛన్ లబ్దిదారులు తమ పింఛన్ తీసుకోవడం కోసం పడరాని పాట్లు పడ్డామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండుటెండలో కాలినడకన బ్యాంకులకు వెళ్ళాల్సి వచ్చిందని ఏదో విధంగా బ్యాంకుకు చేరుకునే సరికి బ్యాంకులో అందరు పింఛన్ లబ్దిదారులు ఒకేసారి పింఛన్ కోసం బారులు తీరడం వల్ల చాలా ఇబ్బంది పడ్డామని తెలపుతున్నారు. వృద్ధులు కూడా పింఛన్ కోసం బారులు తీరాల్సి రావడంతో చాలా ఇబ్బందులకు గురయ్యారు.

కక్ష సాధింపు చర్యలా ఉంది

సిపిఎం మండల కార్యదర్శి అజ్మీర

ఉంగుటూరు :

కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే పెన్షన్ దారులను వేధిస్తున్నారని సిపిఎం ఉంగుటూరు మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు అన్నారు .గురువారం మండల కేంద్రం లో కెనరా బ్యాంకు వద్ద తమ ఖాతాలలో పెన్షన్ జమ అయిందా లేదా అని తెలుసుకోవడానికి వందలాదిమంది బ్యాంకు వద్దకు వచ్చి ఖాతాలను పరిశీలించాలని కోరినా వారికి సరైన సమాధానం చెప్పే స్థితి బ్యాంక్ అధికారుల దగ్గర లేకపోవడంతో పెద్దగా అందరూ అరవడంతో మా వద్ద ఇంత మందికి సమాచారం ఇవ్వగలిగే సిబ్బంది లేరు అని వారు సమాధానం చెప్పారు. దీంతో ఏం చేయాలో పాలుపోక నిశ్చేష్టులై కూలబడ్డారు . వృద్ధులను చూసి అక్కడికి చేరుకున్న వెంకటేశ్వరరావు బ్యాంక్ అధికారులను నిలదీయగా బి వో లు రాలేదని వారు వస్తే చూసి చెబుతామని సమాధానం చెప్పారు.ఇప్పుడు 11 గంటలైంది ఎప్పటికి వస్తారు అని ఎండ తీవ్రత పెరుగుతుంది వారి ఆరోగ్యాల గురించి ఆలోచించే పరిస్థితి లేదా అని ప్రశ్నించారు అయిన వారి నుండి సరైన సమాధానం రాకపోవడంతో ఉంగుటూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం ప్రసాద్ ను వివరణ కోరగా మాకు తెలియదని ఎవరికి డబ్బు పడితే వాళ్ళు తీసుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో అక్కడ ఉన్న పెన్షన్ దార్లు నివ్వెర పోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే పెన్షన్లు పంపిణీ చేయకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

9 గంటల నుండి బ్యాంకులోనే

బంటుమిల్లి : 9 గంటలకి యూనియన్ బ్యాంక్ ముందు పెన్షన్ కోసం పడిగాబులు కాశారు. వృద్ధులు ఆడవారు మగవాళ్ళు పెన్షన్ డబ్బులు ఇచ్చేవాళ్ళు కొంతమందికి బ్యాంకు ఆధార్ లింక్ అవ్వలేదని కొంతమందికి ఇలా చాలామంది పెన్షన్ తీసుకోవడానికి ఇబ్బంది పడ్డారు.

ఉయ్యూరులో...

రెండు మూడు కిలోమీటర్లు నడిచి బ్యాంకుకు వచ్చి...

ప్రజాశక్తి - ఘంటసాల : ఘంటసాలలోని గ్రామ సచివాలయం 1, 2 పరిధిలోని పెన్షనర్లతో పాటు పరిసర ప్రాంతాల్లోని పెన్షనర్లు తమకు వచ్చే పెన్షన్ల కొరకు బ్యాంకుల వద్ద, సచివాలయాల వద్ద గురువారం పడిగాపులు పడ్డారు. తీవ్రమైన మండుటెండల్లో సుమారు రెండు మూడు కిలోమీటర్ల నుంచి నడచుకుంటూ ఘంటసాల యూనియన్ బ్యాంకు దగ్గరకు చేరుకోగా మరికొంత మంది సచివాలయాల వద్దకు వచ్చారు.

అయ్యా మాకు పెన్షన్ డబ్బులు ఎక్కడ ఇస్తారని ఒకరు, బ్యాంకు ఖాతాలో పడ్డాయని మరికొందరు గందరగోళం మధ్య అటు ఇటు తిరగలేక అవ్వాతాతలు ఎన్నో ఇక్కట్లు పడ్డారు. పోని బ్యాంకు దగ్గరకు వెళితే నగదు డ్రా చేసుకోవడానికి ఏ పత్రం రాయాలో తెలీక, ఎవరిఒకర్ని బతిమిలాడి రాయించుకోవడం. లేదా నగదు చెల్లించి విత్ డ్రా ఫాం రాయించుకోవడం చేశారు.

ఆధార్ లింకు కోసం ఇక్కట్లు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కొంతమందికి బ్యాంక్ అకౌంట్లు ఉన్నప్పటికీ ఆధార్ లింకు కాకపోవటంతో లబ్ధిదారులు ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాక కొంతమందికి పోస్ట్ ఆఫీస్‌లో కూడా జమ చేశారు. అయితే లబ్ధిదారులు తమ పింఛన్లు ఏ అకౌంట్లో జమ అయ్యాయో తెలియక ఇబ్బందులకు గురయ్యారు.

కనీస అవసరాల్లేక ఇబ్బందులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో సామాజిక పింఛన్లకొరకు లబ్దిదారులు బ్యాంకుల వద్ద క్యూలు కట్టారు. ఎండలు మండుతున్న పరిస్థితుల్లో సైతం వృద్ధులు, మహిళలు పించను డబ్బుల కొర కు బ్యాంకులకు వెళ్లి గంటలతరబడి నిలుచుంటున్నారు. దీంతో బ్యాంకుల్లో గాలిఆడక, తాగేందుకు నీరు లేక అవస్థలు పడ్డారు. మండల పరిధిలో 11 గ్రామాలకు సంబదించి 5,835 మంది సామాజిక పించన్ల లబ్దిదారులుండగా గురువారం నాటికి 3,966 మందికి బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమచేయగా 1518 మంది వద్దులు, వికలాంగులకు ఇంటివద్దనే పించను డబ్బు గ్రామ సచివాలయ సిబ్బంది అందజేశారు. నగరపంచాయతీ పరిధిలో 834 మందికి ఇంటివద్ద డబ్బు అందజేయగా 3,146 మంది లబ్దిదారులకు బ్యాంకు ఖాతాలో జమచేసినట్టు అధికారులు తెలిపారు.

ఉయ్యూరులో

హోమ్ ఓటింగ్ పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - గుడివాడ : జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ గురువారం గుడివాడ నియోజకవర్గంలోని హోం ఓటింగ్ నిర్వహణ తీరు పరిశీలించారు. తొలుత కలెక్టర్ గుడ్లవల్లేరులో 85 ప్లస్ ఓటర్ పొట్లూరి స్వరాజ్యలక్ష్మి బాయ్ ఇంటి వద్ద హోమ్ ఓటింగ్ బృందం నిర్వహిస్తున్న హోం ఓటింగ్ పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓటరు డిక్లరేషన్ తీసుకొని, సీక్రసీ ఆఫ్ ఓటింగ్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ డికె బాలాజీ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం 85 ప్లస్ వయస్సు గలవారు వికలాంగులు, పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, ఈ సౌకర్యాన్ని వారు సక్రమంగా వినియోగించుకునేలా హెూం ఓటింగ్ బృందాలు కషి చేయాలన్నారు. అనంతరం గుడివాడ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ కలెక్టర్ పరిశీలించి, ఈవీఎం కమిషనింగ్ అంటే బ్యాలెట్ యూనిట్‌లో బ్యాలెట్ పేపర్ సెట్ చేయడం, కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థులు వారి గుర్తులు లోడ్ చేయడం వాటికి సీల్ వేయడం కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి, పి.పద్మావతి, ఓటింగ్ బృందంలో పివో పి.డేవిడ్‌రత్నరాజు, మైక్రో అబ్జర్వర్ ఎస్.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల ప్రచారం...

మండలి గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి చల్లపల్లి : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రవాస భారతీయులు, అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి డా.మండలి బుద్ధప్రసాద్ అల్లుడు కనపర్తి అవనీంద్ర అన్నారు. కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలసౌరి, మండలి బుద్ధప్రసాద్ విజయం కోరుతూ చల్లపల్లిలో ముమ్మరంగా ప్రచారం జరుగుతోంది. నాల్గోరోజు గురువారం సాయంత్రం ప్రచారంలో కనపర్తి అవనీంద్ర పాల్గొని టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికీ, దుకాణాలకు వెళ్లి ప్రచారం చేశారు. గాజు గ్లాసు గుర్తుపైనే రెండు ఓట్లు వేసి బాలసౌరి, బుద్ధప్రసాద్ లకు భారీ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.


వైసిపిలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎంఎల్‌సి అరుణ్ కుమార్

పార్టీల్లో చేరికలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామానికి ఎనిమిదో వార్డు ఎస్సీ కాలనీకి చెందిన 16 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. గ్రామ, మండల పార్టీల నేతత్వంలో కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య వారికి టీడీపీ కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిలో పత్రా శ్రీనివాసరావు, దుడ్డు కోటేశ్వరిలు ఉన్నారు. తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ల గెలుపునకు పాటుపడతామన్నారు.

నందిగామ : నందిగామ మండలం పెద్దవరం గ్రామ తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పిన కీలక నేతలు పసుపులేటి పుల్లారావు, రామిశెట్టి కొండ లను పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి ఆధ్వర్యంలో.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆహ్వానించారు.

ఎన్నికల ప్రచారంలో కేశినేని వెంకట్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట:

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని, విద్యార్థుల నిరుద్యోగుల భవిష్యత్తు తీర్చిదిద్దుతానని చెప్పి ఆంధ్రప్రదేశ్ ని గంజాయికి అడ్డాగా మార్చిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని కేశినేని వెంకట్ అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శివనాథ్, జగ్గయ్యపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం రాత్రి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారాన్ని శివనాథ్, రాజగోపాల్ తనయులు కేశినేని వెంకట్, శ్రీరామ్ కృష్ణమోహన్ కలిసి పట్టణంలోని బంగారు కొట్ల సెంటర్, చెరువు బజారు, చిన్న సెంటర్‌లో ప్రచారం నిర్వహించారు.

ప్రచారంలో పాల్గొన్న కేశినేని వెంకట్, తదితరులు

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల సందర్శన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్, కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.హెచ్.డి. రామకష్ణ నిమ్రా, నోవా కాలేజ్‌లలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్లను సందర్శించి తీసుకోవలసిన భద్రతా చర్యల గూర్చి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ డీసీపీ టి.హరికృష్ణ, పశ్చిమ విభాగం ఏసీపీ పి.మురళీ కృష్ణా రెడ్డి, ఇబ్రహీంపట్నం సిఐ ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి ఐఎఎస్, నంది గామ ఎన్నికల రిట ర్నింగ్ అధికారి, రెవెన్యూ డివి జనల్ అధికారి నంది గామ, ఏ.రవీంద్ర రావు నంది గామ పట్టణం కె.వి.ఆర్ కళా శాలలో ఆంధ్ర ప్రదేశ్ అసెం బ్లీ నియోజకవర్గ సాధా రణ ఎన్ని కలకు సంబం ధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను కమీషనింగ్ నిర్వహించారు. పరిటాల కంచికచర్ల, కేసర గ్రామాల్లో గల పోలింగ్ స్టేషన్లను, నందిగామ మండలం ఐతవరం, అంబారుపేట మరియు నందిగామ పట్టణంలో గల పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నూకానమ్మ

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్ర టిడిపి కార్యదర్శిగా బిసి ఉద్యమ నేత, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షురాలు యలగాల నూకానమ్మ నియమిం పబడ్డారు. గురువారం నందిగామ మండల టిడిపి అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ పలువురు నాయకులు నూకాలమ్మను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నాని, ఉదయభాను గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి సామినేని ఉదయభాను, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)ను గెలిపించాలని కోరుతూ గురువారం పెనుగంచిప్రోలు గ్రామంలోనీ 172 బూత్ 4వ వార్డు పరిధిలో రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసరావు మార్కెట్ యార్డు డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ సభ్యురాలు వూట్ల నాగమణి మాట్లాడారు.

ప్రచారం చేస్తున్న నాయకులు

పింఛన్ల కోసం పడిగాపులు

ప్రజాశక్తి - మైలవరం : పెన్షన్లు తీసుకునేందుకు ఉదయం 10 గంటలకే బ్యాంకుల వద్దకు చేరుకున్నారు పింఛనుదారులు. జి కొండూరు, మైలవరం మండలంలోని పలు గ్రామాల నుండి ఎండను సైతం లెక్కచేయకుండా పింఛను కోసం క్యూలో నిలబడ్డారు. కొంతమందికి ఆధార్ నెంబర్‌కు ఫోన్ నెంబర్ లింక్ కాకపోవటంతో మరల బ్యాంక్ అధికారులు జిరాక్స్ తీయించి ఫోన్ నెంబర్ లింక్ చేయమని చెబుతూ ఉండటంతో నిరాశ పడుతున్నారు. కొంతమంది వృద్ధులు బ్యాంకుల వద్ద గంటలకొద్దీ నిలబడాల్సి వస్తుందని రాను బోను ఆటోలకు డబ్బులు ఇచ్చుకోవాల్సి వస్తుందని, మరోవైపు ఎండ వేడిమితో అల్లాడిపోతున్నామని మండలంలోని బాడవ గ్రామానికి చెందిన ఎడ్ల సుబ్బారావు వాపోతున్నాడు. బ్యాంకుల వద్ద సరైన సమాధానం చెప్పేవారు కూడా లేరని జి కొండూరు మండలం గురాజ్పాలెం గ్రామానికి చెందిన సుంకర వరలక్ష్మి పేర్కొంది. మైలవరం మండలంలో మొత్తం 9835 మంది పింఛన్‌దారులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. 2257 మందికి డోర్ టుడోర్ తిరిగి పింఛన్లు అందజేశామని, 7,578 మందికి ఆయా బ్యాంకు అకౌంట్లో లబ్ధిదారులకు వేసినట్లు తెలిపారు. 5వ తేదీ వరకు గడువు ఉండటంతో పింఛనుదారులు వేచి చూస్తున్నారు.

తిరువూరు : తిరువూరులోనే అదే పరిస్థితి. సుమారు 15 కిలో మీటర్ల దూరం నుండి మండుటెండలో తిరువూరు వచ్చిన వారంతా తమ ఖాతాలున్న బ్యాంకుల వద్ద పెన్షన్ కోసం

తిరువూరు బ్యాంకులో...

లబ్ధిదారులు పడిగాపులు పడ్డారు. ఉదయం నుంచే బ్యాంకులకు తరలివచ్చిన లబ్ధిదారులు ఎండలకు అల్లాడిపోతూ గంటల తరబడి క్యూలో నిలబడలేక పోతున్నారు. భారతీయ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మెయిన్, రాజుపేట బ్రాంచుల వద్ద,

మైలవరం బ్యాంకులో...

ఆంధ్రా బ్యాంక్ తదితర బ్యాంకుల, వావిలాల, ముష్టికుంట్ల సప్తగిరి గ్రామీణ బ్యాంకుల వద్ద, గానుగపాడు ఎస్ బిఐ వద్ద పింఛన్దారులతో రద్దీ నెలకొంది. కొంతమంది లబ్ధి దారుల బ్యాంకుఖాతాలకు ఆధార్ అనుసంధానం కాక పోవడం, జీరో బ్యాలెన్సు ఉండటం, వారి ఖాతాల లావా దేవీలు జరగకపో వడం తదితర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. బ్యాంక్ నుండి బయటకొచ్చిన వృద్ధులు, వికలాంగులు ఆధార్ కార్డు జిరాక్సు కోసం అవస్థలు ఎదుర్కొన్నారు. కొంతమంది జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు చిల్లర లేదని చెప్పి జిరాక్స్ తీయకుండా పంపుతున్నారు. దీనితో చిల్లరు కోసం వారంతా షాప్‌లకెళ్లి తెచ్చుకోవలసి వచ్చింది. చక్కగా ఇంటికొచ్చి ఇచ్చే పెన్షన్ ఈరోజున ఎండాలో పడరాని పాట్లతో ఇబ్బందులు పడుతున్నామని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండల తీవ్రతకు వికలాంగులు, అంధుల పరిస్థితి దయ నీయంగా ఉంది.

భారతీయ కరెన్సీ నోట్లపై ముద్రించిన ప్రదేశాలను సందర్శించిన

వరల్డ్ రికార్డు హోల్డర్లకు సత్కారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతీయ కరెన్సీ నోట్లపై ముద్రించబడిన ప్రపంచ వారసత్వ ప్రదేశాలను కేవలం ఏడు రోజుల్లో 6,305 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి దర్శించి ప్రపంచ రికార్డు సృష్టించిన విజయవాడకు చెందిన షేక్ నయీమ్ పాషా, మోటపోతుల ఉదయ్ నాగభూషణం అభినందనీయులనీ శ్రీ గౌతమ్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఎన్ సూర్యారావు ప్రశంసించారు. గురువారం చిట్టినగర్ లోని శ్రీ గౌతమ్ విద్యాసంస్థల ప్రాంగణంలో నయీమ్ పాషా, ఉదయ్‌లను శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సూర్యారావు, బిజెపి రాష్ట్ర నాయకులు బి.శివకుమార్ పట్నాయక్, గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ మాట్లాడారు. నయీమ్ పాషా, ఉదయ్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన భారతీయ కరెన్సీ నోట్లపై ముద్రించిన యునిస్కో భారతదేశ ప్రపంచ వారసత్వ ప్రదేశాలను సందర్శించాలన్న ఆకాంక్షతో తాము ఈ ఏడాది ఏప్రిల్ 19న ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు నుండి రైలులో తమ ప్రయాణాన్ని ప్రారంభించామని 7 రోజుల్లో మొత్తం 6305 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి ఆయా ప్రదేశాలను సందర్శించిన అనంతరం

యువకులను సన్మానిస్తున్న దృశ్యం

విజయవాడలో తమ యాత్రను ముగించామని చెప్పారు. భారతీయ కరెన్సీ 50 రూపాయల నోటుపై ముద్రించిన హంపిలోని రాతిరథం, 500 రూపాయలు నోటు మీద ఉన్న న్యూఢిల్లీలోని ఎర్రకోట, 100 రూపాయల నోటు మీద ఉన్న పటాన్‌లోని రాణికి వావ్, 20 రూపాయల నోటు మీద ఉన్న ఔరంగాబాద్‌లోని ఎల్లోరా గుహలు ,200 రూపాయల నోటు మీద ఉన్న భోపాల్ లోని సాంచి స్థూపం, 10రూపాయల నోటు మీద ఉన్న కోణార్క్‌లోని సన్ టెంపుల్ వంటి చారిత్రక ప్రదేశాలను తాము సందర్శించామన్నారు.

మరింత సురక్షితంగా స్కోడా కుషాన్, స్లావియా కార్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రీమియం కార్లలో అగ్రగామిగా ఉన్న స్కోడా కుషాన్, స్లావియా కార్లను మరింత సురక్షితంగా అత్యాధునిక సదుపాయాలతో తీసుకువచ్చినట్లు స్కోడా సంస్థ ప్రతినిధి కె.ఎస్.రామ్‌కుమార్ తెలిపారు. నగరంలోని స్కోడా డీలర్ నందు ఏర్పాటుచేసి సమావేశంలో వివరాలను తెలియచేశారు. భద్రతా పరంగా అత్యుత్తమ కార్లు అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది స్కోడా అన్నారు. తొలుత కుషాన్ ఎస్‌యూవీ కారును తీసుకువచ్చారని తరువాత సెడాన్ స్లావియా కారు మార్కెట్లోకి వచ్చిందన్నారు. ఈరెండు కార్లు భద్రత ప్రమాణాల పరంగా అత్యున్నత స్థాయిలో ఉన్నాయన్నారు. ఇపుడు ఆభద్రతా ప్రమాణాలను మరింత పెంచేందుకు స్కోడా ఆటో ఇండియా సరికొత్త టెక్నాలజీతో తీసుకు వచ్చిందని తెలిపారు. కుషాన్ స్లావియా కార్లలోని అన్ని వేరియంట్లలో ఆరు ఎయిర్ బ్యాక్‌లను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అన్ని విధాలుగా భద్రతా ప్రమాణాలను అందించడంలో స్కోడా కార్లు ముందుంటుం దన్నాయన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

వలసవాదులకు అధికారం ఇవ్వొద్దు

సిపిఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎన్నికల సమయంలో వలస వచ్చి ప్రజలు ఓట్లు అడిగే వారికి అధికారం కట్టబెట్టొద్దని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావు అన్నారు. గురువారం 48వ డివిజన్ చిట్టినగర్ సొరంగం, 45వ డివిజన్ కబేళా ప్రాంతాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇక్కడి శాసన సభకు నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఎన్నికల సమయంలో తప్ప తరువాత ప్రజలకు కనిపించే అవకాశాలు తక్కువ అన్నారు. రూ.5,700 కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టిన వ్యక్తి ప్రజలకు ఎలా సేవ చేస్తారో ఆలోచన చేయాలన్నారు. తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో పశ్చిమ నియోజకవర్గ ప్రాంతం అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. ఇండియా వేదిక తరుపున విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు 'కంకి కొడవలి' గుర్తుపై, విజయవాడ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లూరు భార్గవ్‌కు 'హస్తం' గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర బాబు, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు బుద్దే రాజా, 48వ డివిజన్ కార్యదర్శి డీవీ రమణబాబు, 45వ డివిజన్ కార్యదర్శి ఉప్పలపాటి శివప్రసాదరాజు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు అండగా ప్రభుత్వం : సామినేని

ప్రజాశక్తి - వత్సవాయి : ఉపాధి కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి మండలంలోని తాళ్లూరు గ్రామానికి

వత్సవాయిలో కూలీలతో మాట్లాడుతున్న సామినేని

ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా చిల్లకల్లు రోడ్డు పెద్ద కాలువ వద్ద పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్దకు ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను వెళ్లారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాళ్లూరు, మాచినేనిపాలెం గ్రామాల నందు ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంద్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ఆచరణ సాధ్యం కాదని హామీలను గుప్పిస్తున్నారని అన్నారు. జగన్ నా ఎస్‌సి, నా ఎస్‌టి, నా బిసి, నా మైనార్టీ అంటూ వారిని అక్కున చేర్చుకున్నారన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను అ అభ్యర్థించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.